

35వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ చాడగొండ బుచ్చిరెడ్డి



44వ డివిజన్‌లో ఓటు అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ మెండి శ్రీలత-చంద్రశేఖర్

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- కరీంనగర్ నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటా ప్రచారం
- పార్టీ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి



18వ డివిజన్‌లో ఓటు అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ సుధగోని మాధవీకృష్ణాగౌడ్

కార్పొరేషన్, నవంబర్ 27: కరీంనగర్ నియోజకవర్గంలోని నగరంతో పాటు కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ మండలాల్లో సోమవారం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్‌కు మద్దతుగా పార్టీ శ్రేణులు ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అంశాలను ప్రజలకు వివరించి ఓటు అభ్యర్థించారు. కాగా, నగరంలోని 18, 44, 35వ డివిజన్లలో కార్పొరేటర్లు స్థానిక నాయకులతో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నగరంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు సాగుతున్నాయన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు కూడా నగరపాలక సంస్థకు నిధులు ఇచ్చిన దాఖలాలు లేవని, కానీ సీఎం కేసీఆర్ నగరాభివృద్ధి కోసం రూ.350 కోట్లు ప్రత్యేకంగా ఇచ్చినట్లు తెలిపారు. వీటితో నగరంలోని ప్రతి డివిజన్‌లో రోడ్లు, మంచినీటి పైపులైన్ వ్యవస్థ, డ్రైనేజీలను అభివృద్ధి చేసినట్లు చెప్పారు. నగరంలో రోజూ మంచి నీటి సరఫరాతో పాటు వీధి దీపాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు ఈసారి గంగుల కమలాకర్‌ను గెలిపిస్తే నగరం మరింతగా అభివృద్ధి చెందుతుందన్నారు. మానేరు రివర్ ఫ్రంట్‌తో ప్రపంచంలో పర్యాటక కేంద్రంగా మారుతుందన్నారు. కరీంనగర్‌ను అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్‌కు ప్రజలు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

### *కరీంనగర్ రూరల్ మండలంలో...*

కరీంనగర్ రూరల్, నవంబర్ 27: మండలంలోని తాహెర్ కొండాపూర్, ఇరుకుల్ల, నగునూర్, దుబ్బపల్లి, ఎలబోతారం, చామనపల్లి, బొమ్మకల్, తీగలగుట్టపల్లి, తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్‌కు మద్దతుగా పార్టీ శ్రేణులు ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, ఎంపీటీసీలు సాయిల వినయ్‌సాగర్, బుర్ర తిరుపతి గౌడ్, బీఆర్ఎస్ నాయకులు చింతల లక్ష్మణ్, బుర్ర రమేశ్ గౌడ్, సర్వర్ పాషా, కాల్వ మల్లయ్యయాదవ్, కాల్వ అశోక్, చింతల శ్రీనివాస్, తోట కిరణ్, వెంగళదాసు శ్రీనివాస్, జక్కినపల్లి శంకర్, మహేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, గాదె శ్రీనివాస్, తొంటి లక్ష్మయ్య, అంకమల్ల శ్రీనివాస్, బోనగిరి హన్మంతు, అన్నెమల్ల కోటేశ్వర్, వరి భద్రయ్య, కస్తూరి రాంరెడ్డి, రాజు, నెక్‌పాషా, కొత్తకొండ మధుకర్, కొత్తకొండ రాజేశం, సాయిల మహేందర్, బత్తిని దిలీప్‌గౌడ్, బత్తిని రాజాగౌడ్, వరి శంకరయ్య, కాశెట్టి శ్రీనివాస్, రాజయ్య, శ్రీనివాస్, కొమ్ము భూమయ్య, చల్లోజి రాజు, బోగొండ ఐలయ్య, చలమయ్య, వెంకటేశ్వరు, నర్సింగ్, తిప్పర్తి విజయ్, అజయ్, తాళ్లపల్లి ఎల్లాగౌడ్, సాయికృష్ణ, బండారి లింగయ్య, గర్వంద శ్రీనివాస్, పబ్బతి రంగారెడ్డి, లింగంపల్లి రాజు, చల్ల లింగారెడ్డి, సుదర్శన్ రెడ్డి, గౌతం రెడ్డి, సంజీవరెడ్డి, బుచ్చల కొమురయ్య, అశోక్, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, శ్రీరామోజు తిరుపతి, భూతం రవీందర్, సుంకిశాల సంపత్‌రావు, తోట తిరుపతి, రాజ్‌కమల్, వేణుమాధవరావు, మహేశ్, కూర శ్యాంసుందర్‌రెడ్డి, ఆంజనేయులు, అజయ్, అంజయ్య, మాసగోని రమేశ్, బలరామ్, ప్రవీణ్‌రెడ్డి, మహేశ్, గాజుల హరికృష్ణ, పొలగాని గట్టయ్య, కరుణాకర్, విష్ణు, శ్రీనివాస్, సాయికృష్ణ, పుట్ట రాజు, మహేశ్, బోగ రాజ్ కుమార్, తాడిచెర్ల రాజు, నేరెళ్ల మహేశ్, తోట వేణు, బెజ్జంకి అంజయ్య, ముస్కు మల్లారెడ్డి, ఎర్రం రమేశ్, శ్రీనివాస్, తోట రమేశ్, కొండయ్య, రమేశ్, నేరెళ్ల అశోక్, చామనపల్లి అరుణ, రాజయ్య, గాండ్ల కొమురయ్య, ఆంజయ్య, లక్ష్మీనారాయణ, రుద్ర రాము, మునీరెడ్డి, వెంకటేశ్వర్లు, చంద్రయ్య, కుమార్, రమేశ్ పాల్గొన్నారు.



కరీంనగర్ రూరల్ : తాహెర్‌కొండాపూర్‌లో ప్రచారం చేస్తున్న ఎంపీటీసీ తిరుపతి గౌడ్, బీఆర్ఎస్ నాయకులు



కరీంనగర్ రూరల్ : నగునూర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

## సామూహిక సత్యనారాయణ వ్రతాలు

కమాన్‌చౌరస్తా, నవంబర్ 27: కార్తీక పౌర్ణమి సందర్భంగా సోమవారం నగరంలోని అశోక్‌నగర్ వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో పారువెళ్ల ఫణిశర్మ ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు చేశారు. దంపతులకు ఆలయం తరపున పూజా సామగ్రి ఉచితంగా అందజేశారు. వ్రతాల అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు చిట్టుమల్ల శ్రీనివాస్, కాచం రాజేశ్వర్, కోశాధికారి బొల్లం శ్రీనివాస్, సంకటహర చతుర్థి కన్వీనర్ రాచమల్ల భద్రయ్య, డైరెక్టర్లు పాల్గొన్నారు.



సత్యనారాయణ వ్రతం చేస్తున్న భక్తులు

## కరీంనగర్ కమిషనరేట్ వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు

రాంనగర్, నవంబర్ 27: ఈనెల 30న అసెంబ్లీ ఎన్నికలు సజావుగా సాగేలా కరీంనగర్ కమిషనరేట్ వ్యాప్తంగా 144 సెక్షన్ ఆఫ్ సీఆర్‌పీసీ అమలు చేస్తున్నట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు ఈనెల 28న సాయంత్రం 5 గంటల నుంచి డిసెంబర్ ఒకటో తేదీ సాయంత్రం 5 గంటల వరకు అమలులో ఉంటాయని తెలిపారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ఐదుగురికి మించి గుమికూడరాదని పేర్కొన్నారు. సమావేశం నిర్వహిస్తే సంబంధిత అధికారితో ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



మాట్లాడుతున్న డీఈవో, కలెక్టర్ పమేలా సత్పతి

కలెక్టరేట్, నవంబర్ 27: అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కోసం జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుంచి సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపుకార్డులు, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటు, ఈవీఎం యంత్రాల తరలింపు, లెక్కింపు ఏర్పాట్లపై సమీక్షించుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌లో మహిళలు, యువత, దివ్యాంగులను పోలింగ్‌లో భాగస్వామ్యం చేసేలా, ఆ సందేశం స్పష్టంగా తెలిసేలా మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ప్రతి సెగ్మెంట్ పరిధిలో రిటర్నింగ్ అధికారులు సైలెన్స్ పీరియడ్‌లో పాటించాల్సిన నిబంధనలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు, అభ్యర్థులకు సమాచారం అందించాలని, ఇతర ప్రాంతాల నుంచి ప్రచారానికి వచ్చిన స్థానికేతరులు వారి ప్రాంతాలకు వెళ్లి పోయేలా చూడాలన్నారు. పోలింగ్ నిర్వహణకు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని, విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు కల్పించాలని సూచించారు. పోలింగ్ అనంతరం కేంద్రాల నుంచి లెక్కింపు కేంద్రం స్ట్రాంగ్ రూమ్‌కు ఈవీఎం యంత్రాల తరలింపునకు అవసరమైన వాహనాలు సిద్ధం చేయాలన్నారు. పోలింగ్ రోజు సిబ్బంది సకాలంలో కేంద్రాలకు చేరుకోవాలని, మాక్‌పోల్ నిర్వహించాలని, పోలింగ్ సజావుగా జరిగేలా విధులు నిర్వహించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ నిర్వహించాలని, జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పోలింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ప్రతి ఫిర్యాదుపై చర్యలు తీసుకోవాలని, ఎపిక్ కార్డుల పంపిణీ బూత్ స్థాయి అధికారులతో వెంటనే పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. రిజిష్టర్‌లో ముట్టినట్లు ధ్రువీకరణ నమోదు జరిగేలా చూడాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పూర్తి చేయాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి, చొప్పదండి, మానకొండూర్, కరీంనగర్ రిటర్నింగ్ అధికారులు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీకిరణ్, మహేశ్వర్, నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీని ఓడించే సత్తా ఉన్న పార్టీకే సీపీఎం మద్దతు

తెలంగాణచౌక్, నవంబర్ 27: బీజేపీని ఓడించే సత్తా ఉండి కరీంనగర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే నాయకుడికే సీపీఎం మద్దతుఉంటుందని పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని పార్టీ కార్యాలయం (ముకుందలాల్ మిశ్రా భవనం)లో సోమవారం నగర కార్యదర్శి గుడికందుల సత్యం ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్‌ను ఓడించాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు శ్రీకాంత్, మల్లయ్య పాల్గొన్నారు.

## మధుమేహ నిర్ధారణ పరీక్షలు

విద్యానగర్, నవంబర్ 27: లయన్స్ క్లబ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన ఆధ్వర్యంలో రేకుర్తిలో ఉచితంగా మధుమేహ నిర్ధారణ పరీక్షలు చేశారు. 60 మందికి బీపీ, బరువు, మధుమేహ నిర్ధారణ పరీక్షలు చేసి తగు సలహాలు ఇచ్చారు. క్లబ్ అధ్యక్షుడు లయన్ అక్కనిపల్లి అజయ్ కుమార్, కార్యదర్శి లయన్ మానువాడ శంకర్, కోశాధికారి లయన్ గిరిధర్‌రావు, సభ్యులు రాములు, కస్తూరి మదన్ మోహన్, చంద్రారెడ్డి, మానువాడ వనజ, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముకరంపుర, నవంబర్ 27: నగరంలో పోల్ షిఫ్టింగ్ పనులు చేపడుతున్నందున మంగళవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వాసుదేవ కాలనీ, ఎర్రగుట్ట కాలనీలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్-2 ఏడీఈ సుధీర్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.